ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 11.11.24 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగిచర్లలో ఫార్మా గ్రామానికి భూమి సేకరించాలన్న ప్రభుత్వ యోచనకు నిరసనగా గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, కొడంగల్ ఏరియా అభివృద్ధి సాధికారత సంస్థ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డిపై దాడి చేశారు.
2. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి మైనార్టీలు కీలక పాత్ర పోషించారని ముఖ్యమత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
3. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భారత పత్తి సంస్థతో చర్చలు జరపడంతో రాష్ట్రంలో పత్తి కొనుగోలు తిరిగి ప్రారంభమైంది.
4. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు ప్రమాణ స్వీకారం చేయించారు.

-------------------------------

**ఫార్మా విలేజ్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్ లో దుద్యాల మండలం లగిచర్లలో ఫార్మా గ్రామానికి భూమి సేకరించాలన్న ప్రభుత్వ యోచనకు నిరసనగా గ్రామస్తులు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, కొడంగల్ ఏరియా

అభివృద్ధి సాధికారత సంస్థ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డిపై దాడి చేశారు. జిల్లా యంత్రాంగం గ్రామంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించినప్పుడు పరిస్థితి అదుపు తప్పింది. ఈ కార్యక్రమానికి పొరుగు గ్రామాల రైతులు గానీ, గ్రామస్తులు గానీ హాజరుకాలేదు. రైతులకు నచ్చజెప్పే ప్రయత్నంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారులతో కలిసి లగిచర్ల గ్రామాన్ని సందర్శించారు. దీంతో రైతులు, మహిళలు, గ్రామస్తులు అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసన కారులతో మాట్లాడేందుకు జిల్లా కలెక్టర్ ప్రయత్నించగా ఆయనపై వారు దాడికి దిగారు. కుడా అధికారి వెంకట్ రెడ్డిపై పలుమార్లు దాడి చేశారు. వాహనాలను ధ్వంసం చేశారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి అధికారులకు భద్రత కల్పించారు.

**STRINGER/VKB**

-----------------------------------------

**CM-DAY**

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి మైనార్టీలు కీలక పాత్ర పోషించారని ముఖ్యమత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో జాతీయ విద్యా, మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. హిందువులు, మైనార్టీలు తమ ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటి వారని అన్నారు. విద్యా, వైద్య రక్షణ, ఉపాధి, ఉద్యోగ రంగంలో ముందుకు వెళ్లడానికి తమ ప్రభుత్వానికి మద్దతివ్వాలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. రాజకీయ రంగంలో రెండు ప్రదాన రాజకీయ పార్టీల మధ్య తేడా వివరిస్తూ.. ఒక

పార్టీ మోదీ పరివార్ కాగా, ఇది ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తుందని, మరో పార్టీ గాంధీ పరివార్ కాగా ఈ పార్టీ జాతీయ సమైక్యతను పెంపొందిస్తుందని చెప్పారు. దేశంలో విద్యా విధానానికి మౌలానా అబుల్ కలాం ఎంతో కృషి చేశారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీలను ఓటర్లుగా కాకుండా కుటుంబంలో సభ్యులుగా చూస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అవార్డులు ప్రదానం చేశారు.

**PN**

---------------------------------

**PM –AZAD**

ఈరోజు భారత తొలి విద్యా శాఖ మంత్రి Maulana Abul Kalam Azad జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు నివాళి అర్పించారు. Maulana Azad భారత స్వాతంత్ర్య సమరంలో పోషించిన పాత్ర, ఆయన జ్ఞానం, మేధ శక్తి మరవలేనివని కొనియాడారు. ఆయన మంచి రచయితా, తత్వవేత్త అంటూ ప్రధానమంత్రి, అభివృద్ధి చెందిన, సాధికార భారత్ సాధనకు ప్రభుత్వం ఆజాద్ నుంచి స్ఫూర్తి పొందుతోందని చెప్పారు.

**NSD**

------------------------------

**CCI**

రాష్ట్రంలో జిన్నింగ్ మిల్లులు ఈ రోజు సమ్మెకు దిగడం, పత్తి రైతులు రోడ్లపై ధర్నా చేస్తుండడంతో భారత పత్తి కార్పొరేషన్ సీసీఐ కొత్త నిబంధనలు సడలించేందుకు అంగీకరించింది. జిన్నింగ్ మిల్లర్లు సమ్మెకు దిగడంతో పత్తి సేకరణ నిలిచిపోయింది.

ఇప్పుడు ఈ సడలింపుతో పత్తి మిల్లులు తిరిగి పని చేయనున్నాయి. సీసీఐ ఎండీ లలిత్ కుమార్ గుప్తా, తెలంగాణ పత్తి సంఘం ప్రతినిధులు, తెలంగాణ జిన్నింగ్ మిల్లుల సంఘం మధ్య ఒక సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధర్మిలా ఈ మేరకు అంగీకారం కుదిరింది. దీంతో జిన్నింగ్ మిల్లుల ఓనర్లు, వర్తకులు పత్తి సేకరణకు అంగీకరించారు. ఇటీవల పత్తి సేకరణ ప్రారంభం కాగా క్వింటా పత్తికి 7 వేల 521 రూపాయలు కనీస మద్దతు ధర ఉండగా కొనుగోలు దారులు వెయ్యి నుంచి పదిహేను వందలు తక్కువ ఇస్తున్నారని రైతులు ఫిర్యాదు చేశారు. ఇందుకు సీసీఐ దే బాధ్యత అని అంటూ జిన్నింగ్ మిల్లు ఓనర్లు ఒక బెయిల్ కు పద్నాలుగు వందల 95 రూపాయలు చెల్లించవలసి ఉండగా అధికారులు 1345 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని ఫిర్యాదు చేశారు. అంతకుముందు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రంలో పత్తి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సీసీఐ అధికారులతో మాట్లాడారు. ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**PN/DESK**

--------------------------------

**DAY CJI OATH**

భారతదేశ 51 వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ రోజు  ఉదయం రాష్ట్రపతి భవన్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ సంజీవ్ ఖన్నాతో ప్రమాణం చేయించారు. వచ్చే ఏడాది మే 13 వరకు ఆయన సీజేఐగా బాధ్యతలు నిర్వహిస్తారు. కాగా, రాష్ట్రపతి భవన్ లో జరిగిన సీజేఐ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్,

ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ సీజేఐ జస్టిస్ డీపై చంద్రచూడ్, కేంద్ర న్యాయశాఖమంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు.

**NSD**

------------------------

**ESMA**

ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందిపెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అటువంటి వ్యాపారులపై అవసరమైతే అత్యవసర సేవల నిర్వహణ చట్టం (ESMA) కింద చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనల పై ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. రైతులు పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్లలో మోసాలకు పాల్పడటం, రైతులను గందరగోళానికి గురి చేయటం, వేధించటం వంటి సంఘటనలపై కఠినంగా వ్యవహరించాలని రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.

**PN**

-----------------------------

**AMVI**

బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాల పాలనలో నిరుద్యోగ యువత ఆకాంక్షలు కలలు కలలుగానే మిగిలిపోయాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్ లోని ఖైరతాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి నూతన అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్ స్పెక్టర్లకు నియామక పత్రాలు అందజేసి

మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించడానికి కట్టుబడి ఉందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసినట్లు చెప్పారు. యువత విద్యను పూర్తి చేసుకుని పోటీ పరీక్షల ద్వారా ఉద్యోగాలు సంపాదించుకోవడానికి కొత్తగా నియమితులైన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్లు యువతకు స్ఫూర్తి కల్పించాలని కోరారు. వాయు కాలుష్యం తగ్గించడంలో రవాణా శాఖకు కీలక పాత్ర ఉందని, ఎలక్ట్రిక్ వాహానాల విధానం తీసుకొచ్చే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి చెప్పారు.

**PN**

-------------------------------

**యాదాద్రి భువనగిరి**

దేశ విద్యా వ్యవస్థను తీర్చి దిద్దిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావు అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అబుల్ కలాం ఆజాద్ 135 వ జయంతి వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**PTC**

--------------------------

**KHAMMAM**

విద్య ద్వారానే పేదరికం నుంచి విముక్తి లభిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. ఈ సాయంత్రం మంత్రి ఖమ్మంలోని తెలంగాణ

అల్ప సంఖ్యాకుల గురుకుల విద్యా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, మైనారిటీ వర్గాలలో ఆడ పిల్లలను బడికి పంపించాలని కోరారు.

**PTC**

---------------------------

**రాష్ట్ర ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్. వి. కర్ణన్**

ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి లో ప్రసవాలు ఎక్కువ జరిగేలా చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన సేవలను అందించాలని, విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించబోమని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్. వి. కర్ణన్ పేర్కొన్నారు. ఈరోజు హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.

**PTC**

-------------------------

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

నేర ఛేదనలో టెక్నాలజీని వినియోగించుకోవాలని, కేసుల విచారణ నివేదిక రూపొందించడంలో రైటర్ల పాత్ర కీలకమని, రాజన్న సిరిసిల్ల పోలీస్ సూపరింటెండెంట్ అఖిల్ మహాజన్ సూచించారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న రైటర్స్ కు 15 రోజులపాటు జిల్లా పోలీస్ హెడ్క్ క్వార్టర్స్ లో శిక్షణ తరగతుల ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ చేతుల మీదుగా శిక్షణ పొందిన రైటర్లకు సర్టిఫికెట్లు అందించారు. ఫిర్యాదు స్వీకరణ నుంచి

కేసు నమోదు, చార్జిషీట్ దాఖలు వరకు ప్రతీ విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేయాలని సూచించారు.

**PTC**

-------------------------

**పెద్దపల్లి బంద్**

పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పుడా) ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు స్థానిక నాయకులు, ప్రజాసంఘాలు పిలుపునిచ్చిన పెద్దపల్లి బంద్ ప్రశాంతంగా సాగుతోంది. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల పేరిట ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేస్తూ జిల్లా మొత్తాన్ని అథారిటీ పరిధిలోకి తీసుకురావడంతో పెద్దపల్లి నుంచి నిరసనలు వ్యక్తమయ్యాయి.

**PTC**

---------------------------

**రామగుండం పోలీస్ కమిషనర్**

సామాజిక మాధ్యమాల్లో ఎవరినైనా ఇబ్బందులకు గురిచేస్తే భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, ప్రజల రక్షణ కోసమే పోలీసులు ఉన్నారని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈరోజు రామగుండం కమిషనరేట్ లో పలు అంశాలపై అవగాహన కల్పించే గోడ పత్రికలను సీపీ ఆవిష్కరించారు.

**PTC**

-----------------------------



**AMVI:** Chief Minister Revanth Reddy criticised the Bharat Rashtra Samithi (BRS) regime for claiming that the aspirations of the unemployed remained dream during its ten-year rule. Speaking at a ceremony in Khairatabad in Hyderabad where appointment letters were distributed to newly hired Assistant Motor Vehicle Inspectors (AMVIs), Chief Minister highlighted his administration's dedication to job creation. He said that 50,000 government jobs have been filled within just ten months of Congress party coming to power in the State. He encouraged the new AMVIs to inspire youth in their communities to pursue education and prepare for competitive exams. He urged them to engage with students and unemployed individuals, reinforcing a belief in government support for job seekers. Addressing pollution, Chief Minister underscored the transport department's role in reducing emissions and announced plans for an electric vehicle policy. He added that during Congress's tenure, the unemployed secured jobs, farmers benefitted from loan waivers, and various welfare schemes were launched. PN 14

**CM-DAY:** Chief Minister Revanth Reddy said minorities played a key role in bringing Congress party to power in the State. Speaking as the chief guest at the National Education and Minority Welfare Day celebrations held at Ravindra Bharathi today, Chief Minister described Hindus and Muslims as "two eyes" of his government. He called on all communities to support his administration in advancing Telangana's progress in education, healthcare, and employment. He drew a distinction between two major political factions, referring one to "Modi Parivar," which he claimed promotes discord, and the other as "Gandhi Parivar,"

which is committed to unity and national cohesion. He recalled Maulana Abul Kalam Azad's contributions to education policy. The Chief Minister affirmed that the Congress party views minorities not as voters but as family members. At the event, Chief Minister later presented Maulana Abdul Kalam Azad Awards on the occasion of Kalam's birth anniversary. PN 13

**PM-AZAD:** Prime Minister Narendra Modi paid homage to the first education minister of independent India, Maulana Abul Kalam Azad on his birth anniversary today. In a social media post, the Prime Minister said that Maulana Azad is remembered as a beacon of knowledge and for his role in India's freedom movement. NSD 4

**CCI:** With the ginning mills going on strike and farmers hitting the roads, the Cotton Corporation of India (CCI) today agreed to relax the new regulations for cotton purchases. The cotton procurement, which came to a halt due to strike by ginning millers, will resume with immediate effect. The State government facilitated a meeting between the CCI managing director Lalit Kumar Gupta and representatives of Telangana Cotton Association and Telangana Ginning Mills Association later in the day. They deliberated on contentious issues and following an assurance from the CCI officials, the ginning mills' owners and traders agreed to resume cotton procurement. The cotton procurement commenced recently. Farmers have been complaining that they were being paid nearly 1,000-1,500 rupees less than the Minimum Support Price of 7,521 rupees per quintal cotton. The ginning mills' owners held the CCI responsible, stating that the Corporation officials agreed to pay 1,345 rupees per cotton bale against 1,495 rupees. Earlier in the day Agriculture Minister Tummala Nageshwar Rao has called on officials from the Cotton Corporation of India (CCI) to ensure that cotton farmers in Telangana do not face disruptions amid the ongoing strike by cotton ginning millers. In response to the strike, Minister Thummala spoke with the CCI Chairman and

Managing Director (CMD) and the state's Chief Secretary, urging them to take necessary measures, an official statement said. PN/DESK 19

**ESMA:** Chief Minister Revanth Reddy issued a stern directive to officials to take immediate action against any disturbances affecting farmers during grain procurement across the State. He instructed authorities to consider invoking the Essential Services Maintenance Act against traders who attempt to deceive or harass farmers in these transactions. After receiving reports of incidents causing inconvenience to farmers in various parts of State, the Chief Minister spoke directly with concerned officials, urging them to prioritise farmer protection, an official statement said today. PN 8

**DAY CJI OATH:** Justice Sanjiv Khanna today took oath as the 51st Chief Justice of India. President Droupadi Murmu administered the oath of office to Justice Khanna at a ceremony at Rashtrapati Bhavan. Justice Sanjiv Khanna succeeds Justice D.Y. Chandrachud, who demitted office yesterday. Vice President Jagdeep Dhankhar, Prime Minister Narendra Modi, several Union ministers, and judges of the Supreme Court attended the ceremony, among others. Prime Minister Narendra Modi has conveyed best wishes to Justice Sanjiv Khanna on taking oath as Chief Justice. In a social media post, Modi said he attended the oath taking ceremony of Justice Sanjiv Khanna and conveyed best wishes for his tenure. NSD 9

**PHARMA VILLAGE:** Vikarabad Collector Prateek Jain and Kodangal Area Development Authority Special Officer Venkat Reddy were attacked by villagers protesting against the government's plans to acquire land for pharma village in Lagicherla village under Dudyala mandal in Chief Minister Revanth Reddy's constituency of Kodangal. The situation went out of control today after district administration organized a public hearing programme at the village. After the farmers and villagers from neighbouring villages did not turn up for the programme, In a bid to convince the farmers, Collector Prateek Jain along with

other officials visited the Lagicherla village. As soon as the officials entered the village, the residents, including women and farmers raised slogans against them. When the Collector and officials tried to speak to the protestors. The villagers, including women, pushed and attacked Collector and officials. Sensing trouble the Collector and officials boarded their vehicles but the villagers chased them and pelted stones at them. KUDA officer Venkat Reddy was thrashed severely and three vehicles were damaged in the melee. The police deployed heavy force and rescued the officials from the village. STRINGER/VKB 16

**HEADLINES**

1. Vikarabad Collector Prateek Jain and Special Officer Venkat Reddy attacked by villagers protesting against the government's plans to acquire land for pharma village.
2. Chief Minister Revanth Reddy says minorities played a key role in bringing Congress party to power in the State.
3. Cotton purchases in the State resumes after Agricultural Minister holds talks with Cotton Corporation of India (CCI).
4. Justice Sanjiv Khanna is the 51st Chief Justice of India. President Droupadi Murmu administers the oath of office to Justice Khanna.

**ORDER**- PHARMA VILLAGE - CM DAY – PM AZAD - CCI -
**BREAK**
ESMA – AMVI– DAY CJI OATH – - SEETHAKKA -TPCC – SCINDIA – OTHER ITEMS IF ANY…..